యాదగిరిగుట్ట: వంగపల్లిలో రైతు వేదికను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

## వినియోగంలో ఉన్న రైతు వేదిక తిరిగి ప్రారంభం

● వంగపల్లిలో ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, జనవరి 12 : మండలంలోని వంగపల్లిలో వినియోగంలోకి వచ్చిన రైతు వేదికను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శుక్రవారం తిరిగి ప్రారంభించారు. గత ప్రభుత్వం 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్స్‌ను ఏర్పాటు చేసి రూ.22 లక్షలతో రైతు వేదికను నిర్మించారు. 2021 మే పూర్తయిన రైతు వేదికలను ప్రారంభించుకోవాలని, ప్రారంభించని రైతు వేదికలను వ్యవసాయాధికారులు స్వాధీనం చేసుకుని కార్యకలాపాలను నిర్వహించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అప్పటి నుంచి వంగపల్లిలో ఉన్న రైతు వేదికను వ్యవసాయాధికారులు వినియోగిస్తూ రైతులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన బీర్ల అయిలయ్య అప్పటికే వినియోగంలో ఉన్న రైతు వేదికను ప్రారంభించడంతో తిరిగి ప్రారంభించడమేంటబ్బా? అని రైతులు ఆలోచనలోపడ్డారు. కార్యక్రమంలో డీఏఓ అనూరాధ, ఎంపీపీ చీర శ్రీశైలం, సర్పంచ్ కానుగు కవిత, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి, ఏడీఏ పద్మావతి, ఏఓ రాజేశ్‌కుమార్, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, ఏఈఓ లావణ్య, ఎంపీటీసీ రేపాక మౌనిక, చొల్లేరు ఎంపీటీసీ అరుణ, ఉప సర్పంచ్ స్వామి పాల్గొన్నారు.

### ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు..

యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శుక్రవారం పలు భవనాలను ప్రారంభించారు. వంగపల్లిలో పంచాయతీ భవన వ్యాపార సముదాయం, అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిన్నకందుకూరులో ప్రాథమిక పాఠశాల భవనం, సీసీ కెమెరాలు, రజక సంఘం భవనాన్ని ప్రారంభించారు. బాహుపేటలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. తాళ్లగూడెంలో గౌడ సంఘం భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, సీఐ రమేశ్, ఎంపీటీసీలు రేపాక మౌనిక, బడె పోచయ్య, సర్పంచులు కానుగు కవిత, నామిలె రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

### గొర్రెల పంపిణీ చేపట్టాలని వినతి

యాదగిరిగుట్ట : డీడీలు తీసిన గొల్లకురుమలకు నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేపట్టాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దయ్యాల నర్సింహ, మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 343 మంది లబ్ధిదారులు రూ.43,750 చొప్పున డీడీలు తీసి జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేసి 8 నెలలు కావొస్తుందన్నారు. మరో 13,715 మంది గొర్రెల కాపరులు పంపిణీకి ఎదురుచూస్తున్నారని, వారికి నగదు బదిలీ ద్వారా గొర్రెలను అందజేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన గొర్రెల కాపరులకు పింఛన్లు ఇవ్వాలన్నారు. మృతి చెందిన గొర్రెకు రూ.12వేలు, గొర్రె కాపరికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. ఎన్నికల వాగ్దానం మేరకు 100 రోజుల్లో గొర్రెల పంపిణీ ప్రారంభించాలన్నారు. అనంతరం ప్రభుత్వ విప్‌కు గొంగళిని బహుకరించి సన్మానించారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు బండారు నర్సింహ, ఉపాధ్యక్షుడు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు జోగు శ్రీనివాస్, కొండె శ్రీశైలం, సత్యనారాయణ, చంద్రమౌళి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వివేకానందుడి జీవితం ఆదర్శనీయం

● భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
● వివేకానందుడికి ఘన నివాళి

భువనగిరి అర్బన్ : వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ హనుమంతు కె జెండగే

భువనగిరి అర్బన్, జనవరి 12 : స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శనీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వివేకానందుడి విగ్రహానికి కలెక్టర్ హనుమంతు కె జెండగేతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి వివేకానందుడని కొనియాడారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడి మాటలు ఆచరణీయమన్నారు. అదే విధంగా పట్టణంలోని పలు పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎస్.వెంకట్‌రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనుంజయనేయులు, ఎంపీపీ నరాల నిర్మల పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పీపల్‌పహాడ్‌లో వివేకానందుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్, ఎస్ఐ విక్రమ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, మాజీ ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్, కౌన్సిలర్ మోటి రజితారాజు, వివేకానంద సంఘం గౌరవాధ్యక్షుడు గునిగంటి మల్లేశంగౌడ్, వివేకానంద సంఘం అధ్యక్షుడు చేరాల చిన్ననర్సింహ, ప్రధాన కార్యదర్శి కార్తీక్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని పీపల్‌పహాడ్‌లో స్వామి వివేకానందుడి విగ్రహాన్ని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాణి రంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గంగిడి మనోహర్‌రెడ్డి, వీహెచ్‌పీ రాష్ట్ర సహ కార్యదర్శి గంగాపురం రాజేశ్వర్‌రెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, రమణగోణి శంకర్, ఎంపీటీసీ జ్యోతి జంగయ్య, దూడల భిక్షం, బత్తుల జంగయ్య, ఉడుగు యాదయ్య పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని బొల్లేపల్లిలో బీజేపీ నాయకులు వివేకనందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ధరణికోట నర్సింహ, కొత్తపల్లి చంద్రశేఖర్, మల్లేశ్, సురేశ్, మల్లేశ్, స్టాలిన్, శ్రీను, మణి, శ్రీను పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో నేతాజీ యువజన మండలి, శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికొడె నగేశ్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, నేతాజీ, శివాజీ యువజన మండలాధ్యక్ష, కార్యదర్శులు మల్లేశ్, మురళీకృష్ణ, నరేశ్, శేఖర్, కిరణ్, మహేశ్, అనిల్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మేడిపల్లిలో వివేకానందుడి కాంస్య విగ్రహానికి సర్పంచ్ గోవింద్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోటె రమేశ్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వేముల నరేశ్, వార్డు సభ్యుడు హనుమంతరెడ్డి, జగ్గర్ల ఆనంద్ గౌడ్, ముడుగుల కుమార్, సిద్దెంకి శ్రీనివాస్, దుర్గపతి, భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని తంగడపల్లిలో వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రంలో వివేకానందుడి విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బోల్ల శివశంకర్‌స్వామి పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో వెంకటేశ్, రఘు, లక్ష్మీనారాయణ, సాయి, సుధాకర్‌చారి, ప్రవీణ్ కుమార్, గిరి బాబు, రాము పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని బోగారంలో వివేకానందుడి విగ్రహానికి బీజేపీ జిల్లాఅధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాటిపాముల శివకృష్ణ, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, మడూరి ప్రభాకర్‌రావు, బట్టె రమేశ్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ సరస్వతి

రామన్నపేట : నివాళులర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు

సంస్థాన్‌నారాయణపురం : వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివశంకర్



ఆత్మకూరు(ఎం)లో వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతాజీ యువజన మండలి సభ్యులు

బొమ్మలరామారం : మైడిపల్లిలో వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ గోవింద్‌గౌడ్

## క్రీడలతో స్నేహభావం పెంపు

జడ్పీటీసీ భానుమతీగౌడ్

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ భానుమతీగౌడ్

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 12 : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మునుగోడు నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజునాయక్, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దోనూరి జైపాల్‌రెడ్డి, సర్పంచులు జక్కర్తి పాపయ్య, దోనూరి శేఖర్‌రెడ్డి, శ్రీను నాయక్, ఎంపీటీసీలు శివారాత్రి కవిత, బచ్చనగోని గాలయ్య, బీఆర్ఎస్ నాయకులు జక్కిడి ధన్వంత్‌రెడ్డి, లారీ భిక్షం పాల్గొన్నారు.

ఇంద్రియాలలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న పసుపుల

## విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

● ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పసుపుల

భూదాన్‌పోచంపల్లి, జనవరి 12 : విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల అన్నారు. శుక్రవారం మండలంలోని ఇంద్రియాలలో పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో శీతాకాల శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి, ఉప సర్పంచ్ సాయిరాం, కళాశాల ప్రిన్సిపాల్ కోట విజయభాస్కర్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొన్నారు.

### 14 నుంచి ముగ్గుల పోటీలు

ఆత్మకూరు(ఎం), జనవరి 12 : ఈనెల 14 నుంచి 16 వరకు మండల కేంద్రంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయ ఆవరణలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొరె మల్లేశ్, మజ్జిగ నరేశ్ తెలిపారు. శుక్రవారం ముగ్గులపోటీల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, యువజన సంఘం సభ్యులు శ్రీను, బీరయ్య, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్, మురళి, మధు, అశోక్, ప్రసాద్ పాల్గొన్నారు.

### గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

యాదగిరిగుట్ట, జనవరి 12 : గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ రమేశ్ తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని కొత్త గుండ్లపల్లి శివారులో పాత హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద ఎస్ఐ కిరణ్, పోలీసు సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్నారు. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎస్‌డీ జమీల్ బ్లూ కవర్‌తో రాయగిరి నుంచి యాదగిరిగుట్టకు వస్తున్నాడు. అనుమానంతో పోలీసులు కవర్‌ను తనిఖీ చేయగా 1.360 కేజీల గంజాయి లభించింది. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు రిమాండ్‌కు తరలించిన్నట్లు సీఐ తెలిపారు.

### అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళి

మోత్కూరు, జనవరి 12 : ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మోత్కూరు శాఖ గ్రంథాలయంలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు, శాఖా గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్సగిరి ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాజు, సైదులు, వీరస్వామి, అంజయ్య పాల్గొన్నారు.

# ప్రతీ దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలి

● కలెక్టర్ హనుమంతు కె జెండగే

రామన్నపేట : దరఖాస్తుల ఆన్‌లైన్ వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు కె జెండగే

రామన్నపేట, జనవరి 12 : ప్రజాపాలనలో వచ్చిన ప్రతీ దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. శుక్రవారం రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. మండలంలో 18,463 దరఖాస్తులకు గాను 98శాతం ఆన్‌లైన్ చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. ఆన్‌లైన్‌చేసిన దరఖాస్తులను గ్రామాలవారిగా భద్రపరచాలని ఆదేశించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట నోడల్ అధికారి రమణి, తాసీల్దార్ లాల్‌బహుదూర్, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, ఎంపీఓ అంజిరెడ్డి, డీటీ శివగణేశ్, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య ఉన్నారు.

బొమ్మలరామారం : ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.వీరారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తుల ఆన్‌లైన్ విధానాన్ని శుక్రవారం ఆయన పరిశీఇంచారు. గడువు లోపు నమోదు ప్రక్రియను పూర్తి చేసి దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ సరిత, తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీఓ మాలిని, సూపరింటెండెంట్ జ్ఞానప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను మండల ప్రత్యేకాధికారి రాజారాం పరిశీలించారు. మండలంలో 10,749 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 95శాతం ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ నిరంజన్‌వళి ఉన్నారు.

### ఆదర్శ పాఠశాల 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

వలిగొండ, జనవరి 12 : మండలంలోని లోతుకుంట గ్రామ పరిధిలో ఆదర్శ పాఠశాలలో 2024-25 సంవత్సరానికి 6వ తరగతిలో అడ్మిషన్ కోసం ఈ నెల 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఔత్సహికులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనరల్ విద్యార్థులకు 200, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు 125 ఫీజు చెల్లించాలని కోరారు. ఏప్రిల్ 7న పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

### చెరువులో పడి బాలుడి మృతి

బీబీనగర్, జనవరి 12 : మండలంలోని గూడూరులో శుక్రవారం చెరువులో పడి బాలుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరు గ్రామానికి చెందిన కొంతం బస్వారెడ్డి కుమారుడు కొంతం సంతోష్(9) ఉదయం 9 గంటల సమయంలో అడుకోవడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం వరకు ఇంటికి రాకపోడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికారు. మధ్యాహ్నం 1 గంటకు ఇంటిపక్కన చెరువులో మృతదేహం నీళ్లలో తెలియాడుతుండగా స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విగత జీవిగా పడి ఉన్న కుమారుడిని చూసి తల్లిదండ్రులు బోరున విలపించారు.

### ఆర్థిక సాయం

భువనగిరి కలెక్టరేట్, జనవరి 12 : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన నల్ల బాలయ్య(65) అనారోగ్యంతో మృతి చెందగా.. చందుపట్ల పీఏసీఎస్ బ్యాంకు సంఘం నిధి నుంచి రూ.30వేలను శుక్రవారం బాలయ్య కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి విద్యాసాగర్

భూదాన్‌పోచంపల్లి, జనవరి 12 : చేనేత కార్మికుల సంక్షేమ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్లస్టర్‌లో మగ్గాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూదాన్‌పోచంపల్లి, కొయ్యలగూడెం ఆలేరు, వలిగొండ, రామన్నపేట మండలాల్లో క్లస్టర్లను పరిశీలిస్తున్నామని తెలిపారు. పోచంపల్లిలో 12 మగ్గాలు, 4 ఆసు యంత్రాలను ఏడాది కిందటే అందజేయడం జరిగిందని, ఇంటింటికి తిరిగి వాటిని పరిశీలించి ఫొటోలను అప్‌లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట వీవర్స్ సర్వీస్ సెంటర్ ఏడీ విజయలక్ష్మి, డీఓ ప్రసాద్ ఉన్నారు.

క్రీడాకారులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

## జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

భువనగిరి కలెక్టరేట్, జనవరి 12 : భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు ఈ సందర్భంగా గంగిరెద్దుల ఆటలు, కోలాట నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్‌పై హైకోర్టు స్టే

భువనగిరి కలెక్టరేట్, జనవరి 12 : ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్‌పై హైకోర్టు పూర్తిస్థాయి స్టే విధించినట్లు న్యాయవాది బ్రహ్మదండి రమేశ్ వివరించారని బాధితులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే యాదాద్రి జాతీయ రహదారి, రిలయన్స్ గ్యాస్ పైప్‌లైన్, బునాది గాని కాల్వల ఏర్పాటులో తాము భూములు కోల్పోయామని పేర్కొన్నారు. గతేడాది త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై హైకోర్టును ఆశ్రయింగా.. మూడు దఫాలుగా స్టే విధించిదని, తాజాగా శుక్రవారం పర్మినెంట్ స్టే విధించారని చెప్పారు. రైతుల తరఫున పోరాడిన న్యాయవాది బ్రహ్మదండ రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

భువనగిరి అర్బన్, జనవరి 12 : పట్టణంలోని ఓ పంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గంలోని 130 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆర్డీఓ అమరేందర్, తాసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల పాల్గొన్నారు.

### కైట్ ఫెస్టివల్

భువనగిరి అర్బన్ : రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఖిల్లా వద్ద కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని పతంగి ఎగురవేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మికృష్ణ, క్లబ్ అధ్యక్షుడు పక్కీరు కొండల్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్, రవికుమార్, జహంగీర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని వినతి

వలిగొండ : మండల కేంద్రంలోని వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఉపాధ్యాయులు, పట్టణానికి చెందిన నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని అయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్, జిలాని, నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

## రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, జనవరి 12 : రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడారు. రక్తదానంతో ఆపదలో ఉన్న రోగులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా 70 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీ నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బాలాజీ, డైరెక్టర్లు ఎస్ఎన్ చారి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనాద్, మంగేశ్ పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ భిక్షపతి

వలిగొండ, జనవరి 12 : మండలంలోని టేకులసోమారంలో రూ.15 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ చేగూరి భిక్షపతి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పారిశ్రామిక వేత్త చేగూరి మల్లేశం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చేగూరి భారతమ్మ గోపాల్, అజిమాలని బాబా, మల్లేశం యువసేన సభ్యులు పాల్గొన్నారు.